# ప్రజాజ్యోతి

నల్లగొండ-సూర్యాపేట యాదాద్రి భువనగిరి

శుక్రవారం | 14 | జూన్ | 2024 పేజీలు: 5




## ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలి

### - నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం

నార్కట్ పల్లి జూన్ 13( ప్రజా జ్యోతి) మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో గురువారం నకిరేకల్ శాసనసభ్యులు వీరేశం పాల్గొని పాఠశాలలోని విద్యార్థులకు పుస్తకాలను దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు పాశం శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్,సట్టు సత్తయ్య, పట్టణ అధ్యక్షులు జేరిపోతుల భరత్ గౌడ్, తాజా మాజీ సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన



నల్లగొండ జూన్ 13(ప్రజాజ్యోతి): పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం ఆమె తన చాంబర్ నుండి జిల్లాలోని ఆర్డీవోలు, తహసిల్దార్లతో ధరణి, సీఎం ప్రజావాణి తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ధరణిలో టిఎం 33 లోకి దరఖాస్తులు రాగానే తక్షణమే నోటీసు జారీ చేయాలని చెప్పారు. ధరణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడుపరిష్కరించాలని, జాప్యం చేయవద్దని అన్నారు. క్షేత్ర స్థాయిలో తనిఖీ తర్వాత పరిష్కరించే వాటికి క్షేత్రస్థాయికి వెళ్లి తప్పనిసరిగా తనిఖీ చేసి పరిష్కరించాలని చెప్పారు. తహసిల్దారుల లాగిన్ లో ఉన్న దరఖాస్తులను వేగంగా పరిష్కరించడంలో ఆర్డీవోలు పర్యవేక్షించాలని అంతేకాక తహసీల్దారులతో ఎప్పటికప్పుడు సమీక్షించాలని, సాధ్యమైనంతవరకు త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కోర్టు కేసులకు తక్షణం స్పందించి చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడైనా క్షేత్రస్థాయిలో సర్వే సమస్యలు ఉన్నట్లయితే వాటిని జాబితా రూపొందించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సీఎం ప్రజావాణి దరఖాస్తుల పెండెన్సి పై ఆమె సమీక్షిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ఫిర్యాదులను నిర్దేశించిన 15 రోజుల్లో గా పరిష్కరించాలని, ఆన్లైన్లో వీటన్నిటిని పూర్తిచేయాలని, ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న దరఖాస్తుల ను రెండు రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే వివిధ దినపత్రికలలో వచ్చే వ్యతిరేక వార్తల పై రెవెన్యూ అధికారులు తక్షణం స్పందించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్డీవోలు, తహసిల్దారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.



### ఎమ్మెల్సీ మల్లన్నకు తోడుగా

## ప్రమాణ స్వీకారోత్సవంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, జూన్ 13,( ప్రజా జ్యోతి ): ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్సీ గా విజయం సాధించిన తీన్మార్ మల్లన్న( చింతపండు నవీన్) గురువారం జరిగిన ప్రమాణ స్వీకారోత్సవం లో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ )స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచారు. ఉదయాన్నే నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు దీరావత్ స్కైలాబ్ నాయక్ తో కలిసి హైదరాబాద్ చేరుకొని ముందుగా తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద అమరులకు నివాళులర్పించారు. అనంతరం శాసనమండలికి చేరుకొని చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సమక్షంలో తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడబోయిన అర్జున్, గుడిపాటి సైదులు బాబు, వెంకటేష్ గౌడ్, బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.





## విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై చర్యలు

### జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు

సూర్యాపేట కలెక్టరేట్,జూన్ 13(ప్రజాజ్యోతి):విధుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరించే ఎటువంటి అధికారి,ఉద్యోగి అయిన చర్యలు తప్పవని కలెక్టర్ ఎస్ వెంకట్రావు హెచ్చరించారు.గురువారం జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సిహెచ్ ప్రియాంకతో కలిసి అధికారులతో వెబెక్స్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఏ ప్రభుత్వ శాఖకు చెందినవారైనా నిబంధనల మేరకు విధులు నిర్వహించాలని,ఎవరికీ ఎటువంటి మినహాయింపులు లేవన్నారు.కలెక్టరేట్ కార్యాలయంలోని ఔట్సోర్ సిబ్బంది తమకు కేటాయించిన విధులను సమయపాలన పాటిస్తూ పని చేయాలన్నారు.విధుల పట్ల అంకితభావంతో పనిచేయాలని తెలిపారు.సక్రమంగా పనిచేసేవారిని ప్రోత్సహిస్తామని విరుద్ధంగా వ్యవహరిస్తే శాఖ పరమైన చర్యలు చేపడతామన్నారు.జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఒక ఔట్సోర్సు ఉద్యోగి విధులకు హాజరు కావడంలేదని జాయింట్ కలెక్టర్ పరిశీలనలో వెల్లడి కాగా ఆ శాఖకు చెందిన జిల్లా అధికారికి షోకాజ్ నోటీసులు ఇవ్వడం జరిగిందని,ఏ అధికారిని ఉపేక్షించేది లేదని,ఇకనుండి జిల్లాలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని అన్ని శాఖల సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు.అధికారులు పనితీరు మార్చుకొని విధుల పట్ల బాధ్యతయుతంగా పనిచేయాలన్నారు.




# పోచంపల్లి బ్యాంకు ఎన్నికలకు 49 నామినేషన్ దాఖలు

భూదానోపోచంపల్లి, జూన్ 13 (ప్రజాజ్యోతి) :: ది పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు నూతన కార్యవర్గానికి ఎన్నికల ప్రక్రియలో భాగంగా గురువారం నాటికి 49 నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణాధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎస్సీ/ఎస్టీ రిజర్వుడ్ కేటగిరి డైరెక్టర్ స్థానానికి 6 మహిళా రిజర్వుడ్ కేటగిరి రెండు స్థానాలకు 6 జనరల్ కేటగిరి డైరెక్టర్ స్థానాలకు 37 నామినేషన్లను దాఖలు చేసినట్లు తెలిపారు. అలాగే మరోసారి మాజీ ఛైర్మన్ కర్నాటి బాలసుబ్రహ్మణ్యం మాజీ డైరెక్టర్ కొండమడుగు ఎల్లస్వామి నామినేషన్ దాఖలు చేశారు.

# అంటువ్యాధులు అరికట్టుకై అవగాహన కార్యక్రమం

తిరుమలగిరి మే 13 (ప్రజా జ్యోతి): తిరుమలగిరిలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వర్షాకాలంలో వచ్చే వ్యాధులను అరికట్టుట అనే అంశంపై మండల మున్సిపల్ స్థాయిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీపీ ఎన్ స్నేహలతసురేందర్ రావు మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ గ్రామాలు మున్సిపాలిటీలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమలు నిర్వహించి పరిసరాలు పరిశుభ్రం చేసి మురికి నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి ఎంపీ ఓకే మార య్య మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మల్లెల వందన సిహెచ్ఓ బిచ్చు నాయక్ తో పాటు ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు వార్డ్ ఆఫీసర్లు సమ భావన సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




# దామరచర్ల, టివి గూడెం లలో పిచ్చి కుక్కల స్వైర విహారం

**15మందికి గాయాలు**
**పీహెచ్సీలో అందుబాటులో లేని డాక్టర్, సిబ్బంది**
**జిల్లా వైద్యాధికారికి ఫిర్యాదు చేసిన స్థానికులు**




మిర్యాలగూడ, జూన్ 13,( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండలం లో ఎర్రనాము కాలనీ, తాళ్ళవీరప్ప గూడెం గ్రామాల్లో పిచ్చికుక్కలు స్వైర విహారం చేశాయి. దాదాపు 15 మందిని గాయపరిచాయి. చికిత్స కోసం ప్రాథమిక ఆస్పత్రికి వెళితే అక్కడ డాక్టర్, సిబ్బంది లేకపోవడంతో సకాలంలో వైద్యం అందక తీవ్ర ఇబ్బందులు పడ్డామని బాధితులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై జిల్లా ఇన్చార్జి వైద్యాధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తికి నేరుగా ఫిర్యాదు చేసిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. దామరచర్ల లోని ఎర్రనామ్ కాలనీలో తొలకరి జల్లులు కురవడంతో బుధవారం వీధి కుక్కలు విచిత్రంగా ప్రవర్తిస్తూ కనపడిన వారి పై దాడి చేయసాగాయి. ఈ ఈ దాడుల్లో 8 మందిని గాయపరిచాయి. బాధితులు వెంటనే స్థానికంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చికిత్స కోసం వెళ్లగా వైద్యుడు కానీ, సిబ్బంది కానీ అందుబాటులో లేకపోవడంతో బాధతో విలవిలలాడిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడికి చేరుకున్న కొందరు యువజన నాయకులు ఫోన్ ద్వారా వైద్యుడికి సమాచారం అందించగా రాత్రి 8 గంటల తర్వాత ఆస్పత్రికి చేరుకుని చికిత్స చేశారని వాపోయారు. పేరుకు 24 గంటల ఆస్పత్రిగా ఉన్న దామరచర్ల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో డాక్టరు, సిబ్బంది అందుబాటులో లేకుండా ఇష్టారాజ్యంగా విధులు హాజరవుతున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయాన్ని ఫోన్ ద్వారా జిల్లా వైద్యాధికారికి సమాచారం అందించగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ కళ్యాణ చక్రవర్తి, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ కేసా రవి లు దామరచర్ల ఆస్పత్రికి రాగా డాక్టర్, సిబ్బంది నిర్లక్ష్య వైఖరి పై ఆయనకు బాధితులు గోడు వెళ్ళబుచ్చుకున్నారు. యువజన నాయకులు వ్రాత పూర్వక ఫిర్యాదు చేశారు. వారిలో షేక్ సుభాని, కె.రాజేష్,వి.రాంబాబు,ఎ. మాలు,సత్యనారాయణ, మహేష్,అమర్ తదితరులు ఉన్నారు.



# మున్నూరు కాపులు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలి

**తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు కొండా దేవయ్య పటేల్**




కోదాడ టౌన్ జూన్ 13 ( ప్రజా జ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో మున్నూరు కాపు నాయకుల గెలుపు కోసం చైతన్య యాత్ర నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ అన్నారు. గురువారం కోదాడ పట్టణ అధ్యక్షుడు సన్నీరు మురళి ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ మున్నూరు కాపు సీనియర్ నాయకులు పార సీతయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మున్నూరు కాపులు రాజకీయంగా చైతన్య వంతులు కావాలని ఏ పార్టీలో ఉన్న కీలకమైన వ్యక్తులం మనమేనని మొన్న జరిగిన ఆంధ్ర ఎన్నికలలో పవన్ కళ్యాణ్ భారీ మెజార్టీతో గెలవడం అదేవిధంగా ముఖ్యమంత్రి గెలుపుకు మున్నూరు కాపులదే ప్రధాన పాత్ర అని అన్నారు. మన ఉనికి కోల్పోయే పరిస్థితి వచ్చింది కాబట్టి తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపులు ఏకం కావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా హుజూర్నగర్ ,కోదాడ సూర్యాపేట, తుంగతుర్తి నాలుగు నియోజకవర్గాల నుండి 12 మంది సభ్యులతో అడక్ కమిటీ ఏర్పాటు చేసుకొని వారి సమక్షంలో సమావేశం ఏర్పాటు చేసి జిల్లా అధ్యక్షుని ఎన్నుకోవాలని తెలిపారు. మున్నూరు కాపు సీనియర్ నాయకులు పారా సీతయ్య మాట్లాడుతూ. మున్నూరు కాపు బిడ్డలు నా కుటుంబ సభ్యులు గ్రామస్థాయి నుండి పటిష్టంగా రాష్ట్ర స్థాయికి ఎదగాలని గ్రామాలలో అనుబంధ కమిటీలు ఏర్పాటు చేసుకొని కలిసికట్టుగా రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో మున్నూరు కాపులను గెలిపించి తమ ఉనికిని చాటి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోలా నాగేశ్వరరావు ,ఉపేందర్, బండ్ల కోటయ్య , కొలిశెట్టి బుచ్చి పాపయ్య ,కాసర్ల శీను ,కంబాల ప్రసాద్ ,పొనుగోడు సైదులు , పొట్ట కిరణ్ , కొప్పూరి కొండలు, గంట శీను , రాయల సతీష్, మిర్యాల పాల్గొన్నారు.

# సర్వీస్ రోడ్డు నిర్మాణానికై రోడ్డెక్కిన రైతులు

**పలు గ్రామాల ప్రజలకు తప్పని తిప్పలు**
**సర్వీస్ రోడ్డు లేకపోవడంతో ప్రసిద్ధి దేవాలయాలు కనుమరుగయ్యే ప్రమాదం**




కోదాడ టౌన్ జూన్ 13 ( ప్రజా జ్యోతి): సర్వీస్ రోడ్డు నిర్మాణం జరగకపోతే గ్రామాల రైతులు పూర్తిస్థాయిలో నష్టపోయే అవకాశం ఉందని కోదాడ మండలంలోని తమ్మర, తమ్మర బండపాలెం, అలవాలపురం, అశోక్ నగర్ ,దుర్గాపురం గ్రామానికి చెందిన రైతులు గురువారం నూతనంగా నిర్మిస్తున్న ఖమ్మం కోదాడ జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలకు చెందిన రైతులు మాట్లాడుతూ... బైపాస్ ఏర్పడితే పొలాలకు మంచి ధర పలుకుతుందని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కి చెందిన రైతులు ఉన్నప్పటికీ సాహసించి తమ పొలాలను త్యాగం చేశారని వారు పేర్కొన్నారు. కానీ ఇప్పుడు బైపాస్ నిర్మాణం వలన రైతులు వారి పొలాలకు వెళ్లడానికి సర్వీస్ రోడ్డు లేకపోవడం వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. విషయం తెలుసుకున్న సామినేని రమేష్, పట్టణ నాలుగవ వార్డు కౌన్సిలర్ సామినేని నరేష్ , కనగాల రాధాకృష్ణ, ధర్నా నిర్వహిస్తున్న రైతుల వద్దకు చేరుకొని రైతులకు మద్దతు తెలిపారు. గతంలో అనేక సార్లు అధికారులకు విన్నవించుకున్నామని అయినప్పటికీ అధికారుల్లో చలనం లేదన్నారు. సర్వీసు రోడ్డు లేకపోవడం వలన చుట్టుపక్కల గ్రామాల రైతులు నష్టపోవడమే కాకుండా తమ్మరలో రెండవ భద్రాద్రిగా విరిజిల్లుతున్న సీతారామచంద్ర స్వామి దేవస్థానం బండపాలెంలోని పురాతనమైన బాలాజీ దేవాలయం కనుమరుగయ్యే ప్రమాదం ఉందన్నారు. సర్వీస్ రోడ్డు లేకపోవడంతో ఐదు నుండి ఆరు కిలోమీటర్లు చుట్టూ తిరిగి రావాల్సి వస్తుందని సర్వీస్ రోడ్ ఏర్పాటుకు అవసరమైన భూమిని కూడా ఇచ్చేందుకు రైతులు సిద్ధంగా ఉన్నట్లుగా తెలిపారు. తక్షణమే సంబంధిత అధికారులు చొరవ తీసుకొని రైతుల యొక్క ఆవేదన అర్థం చేసుకొని త్వరితగతిన రోడ్డు ఏర్పాటు చేయాలని కోరారు.

# నూతన చట్టాలపై న్యాయవాదులు అవగాహన కలిగి ఉండాలి

## జె సి జె జడ్జ్ మారుతీ ప్రసాద్



హుజూర్ నగర్ జూన్ 13(ప్రజా జ్యోతి): నూతన చట్టాలపై న్యాయవాదులు ఎప్పుడూ అవగాహన కలిగి ఉండాలనీ జె సి జె జడ్జ్ మారుతీ ప్రసాద్ అన్నారు. బుధవారం పట్టణంలోని బార్ అసోసియేషన్ ఆవరణ నందు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జక్కుల వీరయ్య ఆధ్వర్యంలో నూతన అడ్వకేట్ జుట్టుకొండా సంధ్య పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హుజూర్ నగర్ జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ న్యాయవాద వృత్తి అనేది అత్యంత క్రమశిక్షణతో అంకితభావంతో చేసే వృత్తి అని, కక్షిదారులకు న్యాయం చేసే విధంగా వృత్తిలో రాణించాలని, న్యాయవాద వృత్తి అనేది ఒక విధంగా కత్తి మీద సాము లాంటిదని ఈరోజు సమాజంలో అత్యధికంగా గౌరవింపబడుతున్న వృత్తి కూడా న్యాయవాద వృత్తి అని, న్యాయవాద వృత్తిలో ఎత్తుపల్లాలు సహజమని, పట్టుదల కృషితో పని చేస్తే ఉత్తమైన న్యాయవాదిగా నిలిచే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది నట్టే సత్యనారాయణ, గోపాలకృష్ణమూర్తి, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు %జీ%.నాగేశ్వరావు ,జాయింట్ కార్యదర్శి నగేష్ రాథోడ్,నారాయణ రెడ్డి,సైదులు, సత్యనారాయణ, శ్రీనివాస రావు, శంకర్, కొట్టు సురేష్, నాగార్జున, నాగేంద్ర, వెంకటేష్,సైదా హుస్సేన్, రాముడు, నాగూర్ బాషా, తదితరులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రపత్తంగా ఉండాలి

## ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు

నడిగూడెం, జూన్ 13 ,ప్రజా జ్యోతి: వర్షాకాలం వస్తున్న దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రజలే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని నడిగూడెం మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీపీ యాతాకులు జ్యోతి మధుబాబు అన్నారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే వర్షాలకు పైప్ లైన్లు లీకై అపరిశుభ్ర నీరు తాగడం మూలంగా వాంతులు విరోచనాలు అయ్యే అవకాశం ఉన్నందున అధికారులు తగు చర్యలను చేపట్టాలని , అదేవిధంగా దోమల నివారణ కోసం చిన్న చిన్న నీటి గుంటలను పూడ్చి వేసి నీటి నిల్వలు లేకుండా చేయాలని , మురుగు కాలువలను శుభ్ర పరచాలని ఆదేశించారు . ఏదైనా ఇబ్బందికర పరిస్థితుల్లో వైద్యారోగ్య శాఖ అప్రమత్తంగా ఉండాలని అన్నారు , కార్యక్రమంలో తహసిల్దార్ హేమమాలిని , ఎంపీడీవో హిమం , ఎంపీటీసీ గుండు శ్రీనివాస్ మరియు వైద్యాధికారులు కార్యదర్శులు స్పెషల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు .




# మిషన్ భగీరథపై ఇంటింటి సర్వే

## మండలంలో పర్యటించిన డిపిఓ సురేష్ కుమార్

చింతలపాలెం జూన్ 13 (ప్రజా జ్యోతి) :- మిషన్ భగీరథ పై రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇంటింటి సర్వే లో భాగంగా చింతలపాలెం, పులిచింతల గ్రామల్లో మిషన్ భగీరథ నల్లాల ను డిపిఓ సురేష్ కుమార్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో పలువురు మహిళలు తమ సమస్యలను డిపిఓ దృష్టికి తీసుకువచ్చారు.. ఈ సందర్భంగా డిపిఓ సురేష్ కుమార్ మాట్లాడుతూ తాగునీటి అవసరాలకు వాడే నీటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విధుల్లో చెత్త వేయవద్దని అన్నారు. మిషన్ భగీరథ పథకం ప్రారంభమై ఇన్ని సంవత్సరాలైనా క్షేత్ర స్థాయిలో అనేక సమస్యలు వెంటాడుతున్నాయి. ఈ పథకం ద్వారా ఇంటింటికీ తాగునీరు అంతంత మాత్రంగానే సరఫరా అవుతోంది. కొన్ని గ్రామాల్లో మిషన్ భగీరథ నీళ్లు సరఫరా కాకపోవడంతో పలు గ్రామాల్లో గ్రామపంచాయతీ బోర్ల నుండి నల్లాల కు నీటి సరఫరా చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన వెంట ఎంపీడీవో పవన్ కుమార్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.



# పగేంట్ ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్లో యూనిటీ చిత్రం




భూదాన్ పోచంపల్లి, జూన్ 13 (ప్రజాజ్యోతి): తెలంగాణ తొలి-మలి దశ ఉద్యమ నాయకులు స్వర్గీయ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందించిన యూనిటీ (దీ మ్యాన్ ఆఫ్ సోషల్ జస్టిస్) ఎక్స్పెరిమెంటల్ చిత్రంగా పగేంట్ అంతర్జాతీయ ఫిలిం ఫెస్టివల్ -2024 అవార్డ్స్ లో ఉత్తమ డాక్యుమెంటరీ చిత్రంగా ఎంపిక అయింది అని చిత్ర నిర్మాత చిరందాస్ ధనుంజయ హర్షం వ్యక్తం చేశారు. ఈ ఫెస్టివల్ లో ప్రపంచవ్యాప్తంగా 400కి పైగా చిత్రాలు పోటీలో నిలువగా 38 చిత్రాలను అవార్డ్ కేటగిరీలో ఎంపిక చేసినట్టు వెల్లడించారు. జూలై 29 నుండి ఆగస్ట్ 1 వరకు కలకత్తాలోని స్టార్ థియేటర్ హాల్ లో ఎంపికైన చిత్రాల ప్రదర్శన మరియు అవార్డ్స్ పురస్కార కార్యక్రమం జరగనుందని తెలిపారు. మా చిత్రాన్నికి అంతర్జతీయ స్థాయిలో గుర్తింపు రావటం చాలా సంతోషాన్ని కలిగించిందని చిత్ర దర్శకుడు బడుగు విజయ్ కుమార్ అన్నారు. ఈ చిత్రంలో మైమ్ మధు మాస్టర్ భాను నటించగా సంగీతం మార్క్ ప్రశాంత్, ఎడిటర్ చెన్నూరి రాజు, సతీష్, వాయిస్ ఆర్.సి.ఎమ్ రాజు, ఊహ చిత్రాలు చిలువెరు మృతుంజయ్, కురెళ్ళ శ్రీనివాస్, రచన సహకారం డి.సతీష్, పోస్టర్ డిజైన్ రమేశ్ లు అందించారు.

# అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన పనులు రెండు రోజుల్లో పూర్తి చేయాలి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర



నల్లగొండ జూన్ 13(ప్రజాజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థిని, విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పనాలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పనులు చేపట్టడం జరిగిందని, ఆ పనులను రెండు రోజుల్లో పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర అధికారులను ఆదేశించారు. గురువారం నల్గొండ మున్సిపాలిటీ పరిధిలోని అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పురోగతిపై నల్గొండ మున్సిపాలిటీ సమావేశ మందిరంలో ఆయా శాఖల అధికారులు ,సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకం అమలుపై అలసత్వం వహించరాదని, ఏ మాత్రం అలసత్వం ప్రదర్శించినా, పనులను పూర్తి చేయడంలో జాప్యం కలుగుతుందని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. కేటాయించిన పనులను నిర్దేశించిన రెండు రోజులలో సమయంలో పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో నల్గొండ మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్, మెప్మా పీడీ కరుణాకర్, మండల విద్యాశాఖ అధికారిని అరుంధతి, ఆయా శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.




# ఉత్తమమైన విద్యాబోధన ప్రభుత్వ పాఠశాలలోనే సాధ్యం

పాలక వీడు, జూన్ 13(ప్రజా జ్యోతి ): సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం బొత్తలపాలెం గ్రామంలో మన ఊరు-మన ఆగన్వాడి బడి కార్యక్రమంలో భాగంగా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జెడ్ పి హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయులు భరణి,ఎం పి పి ఎస్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు రెడ్డిపల్లి శ్రీను మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు దాటిన పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పించాలని కోరారు. ప్రభుత్వం మధ్యాహ్న భోజనం, స్కూల్ డ్రెస్సులు, పుస్తకాలు విద్యార్థులకు ఇస్తూ ఉన్నదని, అదేవిధంగా శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్యను అందిస్తుందని, ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులను పంపించాలని వారు కోరారు,

ప్రైవేటు పాఠశాలలో ఎక్కువ మొత్తంలో ఫీజులు చెల్లిస్తూ తల్లిదండ్రులు అప్పుల బారిన పడకుండా నాణ్యమైన విద్యను అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలని తల్లిదండ్రులను కోరారు. అంగన్వాడీ కేంద్రాలను బలోపితం చేయండి

ఆగన్వాడి - బడిబాట కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ టీచర్లు దేవరకొండ జానకమ్మ,ఎస్ ప్రేమలతలు మాట్లాడుతూ 5 సంవత్సరాలలోపు పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని తల్లిదండ్రులను కోరారు.

అంగన్వాడీ కేంద్రాల్లో ఫ్రీ స్కూల్ చిన్నారులకు మన ప్రభుత్వం ఫ్రీ స్కూల్ మెటీరియల్, ఇంగ్లీష్ వర్క్ బుక్స్ , బొమ్మలు అభ్యసన మూల్యాంకనలు, మంచి అలవాట్లు, పూర్వ గణిత భావనలు,ఆటపాటలతో కూడిన విద్య వారి యొక్క మేధో



వికాసాన్ని పెంపొందించేందుకు అంగన్వాడీ కేంద్రాలు కృషి చేస్తున్నాయని అదే విధంగా అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారంతో కూడిన ఆహారాన్ని అందజేస్తున్నారని, ప్రతి ఒక్కరూ ఐదు సంవత్సరాలలోపు పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు, ఐదు సంవత్సరాలు పైబడిన వారిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ ఉపాధ్యాయులు నాగార్జున ,వెంకటేశ్వర్లు, అంగన్వాడి టీచర్లు దేవరకొండ జానకమ్మ, కందగట్ల ప్రేమలత, స్కూల్ సిబ్బంది, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తిలో గాలి దుమారం.. మోస్తారు వర్షం

**రామన్నగూడెంలో కూలిన పురాతన మర్రిచెట్టు**
**లేచిపోయిన రేకుల షెడ్డు**
**ఆందోళనలో గౌడన్నలు**





తుంగతుర్తి జూన్ 12 (ప్రజాజ్యోతి): తుంగతుర్తి మండల వ్యాప్తంగా గురువారం సాయంత్రం గాలి దుమారం బీభత్సాన్ని సృష్టించింది. అతివేగంతో వీచిన గాలులతో మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామంలో గీత కార్మికుల జీవనోపాధిలో భాగమైన అతి పురాతన మర్రిచెట్టు నేల కొరగడంతో పాటు పక్కనే ఉన్న గీత కార్మికులు మోకు..ముస్తాదులు భద్రపరచుకునే రేకుల షెడ్డు మొత్తం గాలి దుమారానికి లేచిపోయింది. దీంతో వారు నిల్వ నీడ లేక నిరాశ్రయులయ్యారు. మండలంలో తేలికపాటి నుంచి మోస్తారు వర్షం కురిసింది. దీంతో ప్రధాన రహదారుల గుండా చెట్లు విరిగి రోడ్డుపై పడడంతో పాటు విద్యుత్ తీగలపై పడడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. గాలి బీభత్సంతో పూర్తిగా ధ్వంసం అయినా రేకుల షెడ్డును ప్రభుత్వం నిర్మించి గీత కార్మికులను ఆదుకోవాలని కోరారు.



## చాయ్ దునియా టీపాయింట్‌ను ప్రారంభించిన ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి



చౌటుప్పల్ జూన్ 13 ( ప్రజా జ్యోతి ) చౌటుప్పల్ మండలం ఎల్లగిరి ఎక్స్ రోడ్డు లో చాయ్ దునియా టి పాయింట్ ను గురువారం ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం షాపు యజమాని కొయ్యడ సాయి ఎంపీపీకి పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. చాయ్ దునియా టి పాయింట్ లో ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి నాయకులతో కలిసి చాయ్ తాగారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి, బ్లక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేన రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బోయ దేవేందర్,ఎన్ఎస్ యుఐ మునుగోడు నియోజకవర్గ రాచకొండ భార్గవ్,ఎస్సి సెల్ చౌటుప్పల్ మండల అధ్యక్షుడు ఉదరి శ్రీనివాస్, కొయ్యలగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు ఎర్ర గుంట వెంకటేష్,ఎల్లంబావి శివాలయం చైర్మన్ పాలాది బిక్షపతి, కొయ్యలగూడెం రామాలయం చైర్మన్ కొలను మధుసుధన్,దేవలమ్మ నాగారం రామాలయం చైర్మన్ దాచేపల్లి మనోహర్ గుప్త, గుర్రం మోహన్ రెడ్డి,జుపేల్లి శివ,వనం రాఘవేంద్ర,బిట్టు రాము తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేని ఇసుక ట్రాక్టర్ స్వాధీనం

మిర్యాలగూడ, జూన్ 13,( ప్రజా జ్యోతి): మిర్యాలగూడ మండలంలోని రుద్రారం శివారులో గురువారం అనుమతులేని ఇసుక ట్రాక్టర్ స్వాధీన పరుచుకున్నట్లు రూరల్ ఎస్సై కైగూరు నరేష్ కుమార్ తెలిపారు. దామరచర్ల మండలం నునావత్ తండా కు చెందిన బాదావత్ రామ్ కొండ తన ట్రాక్టర్ లో మూసీ నది నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తుండగా పెట్రోలింగ్ చేస్తున్న తమ సిబ్బంది గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.




## క్విన్ హై స్కూల్ విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేసిన కలెక్టర్ హనుమంతు కే జడంగి

**విద్యార్థులకు పదో తరగతి కీలకం**

చౌటుప్పల్ జూన్ 13 ( ప్రజా జ్యోతి) : విద్యార్థులకు పదో తరగతి ఎంతో కీలకమని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కే జడంగి అన్నారు. గురువారం భువనగిరి లో రెడ్ క్రాస్ సొసైటీ సౌజన్యం తో నిర్వహించిన 2024 ప్రతిభా పురస్కారాలు కార్యక్రమాన్నికి కలెక్టర్ హనుమంతు కే జడంగి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. పదో తరగతిలో ఉత్తమ ప్రతిభను చాటిన చౌటుప్పల్ క్విన్ హై స్కూల్ విద్యార్థులు బి.వైష్ణవి,ఎం.అక్షర లకు కలెక్టర్ హనుమంతు కే జడంగి, విద్యాధికారి నారాయణ రెడ్డి లు ప్రశాంశ పత్రాలను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా క్విన్ హై స్కూల్ చైర్ పర్సన్ బండి వీణా అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 2024 పదవ తరగతి బ్యాచ్ 40మంది విద్యార్థులలో ఇద్దరు విద్యార్థులు 10/10గ్రేడ్ పాయింట్ సందించి ఐ ఐ టీ ఫౌండేషన్ కోర్సులు ముందంజలో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో అధికారులు,రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## మోతె తహసీల్దార్ కార్యాలయం ముందు వృద్ధురాలి ధర్నా

**మోసపూరితంగా చేసిన రిజిస్ట్రేషన్ ను రద్దు చేయాలని వృద్ధ మహిళ ఆవేదన**
**లేదంటే పురుగుల మందు డబ్బాతో చేస్తానని బెదిరింపు**

మోతె జూన్ 13( ప్రజా జ్యోతి ): మోసపూరితంగా చేసిన రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని మోతె తహసిల్దార్ కార్యాలయం ముందు వృద్ధురాలు ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. వివరాలు ఇలా ఉన్నాయి. సూర్యాపేట జిల్లా మోతే మండల పరిధిలోని రావిపహాడ్ గ్రామానికి చెందిన ఎర్ర కమలమ్మ భర్త పెద వెంకటరెడ్డి ( లేటు ) అనే మహిళ వృద్ధురాలు గురువారం తహసీల్దార్ కార్యాలయం ముందు పురుగుల మందు డబ్బాతో నిరసన తెలిపారు. భర్త బ్రతికున్నప్పుడు మోసపూరితంగా తన బావ కుమారుడైన ఎర్ర శ్రీనివాసరెడ్డి తండ్రి జానయ్య అనే వ్యక్తి 2016 సంవత్సరంలో 15 ఎకరాల భూమి ని గిఫ్ట రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆరోపించారు. రిజిస్ట్రేషన్ రద్దు చేసి తమ భూమిని తమకు ఇప్పించాలని పలుమార్లు అధికారులను ప్రాదేయపడిన పట్టించుకోలేదన్నారు. 15 ఎకరాల భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకోవడం ద్వారా భర్త మరణించిన తర్వాత ప్రభుత్వం ఇస్తున్న పింఛన్ల మీదనే బ్రతకడం ఇబ్బందికరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ భూమిని తమకు ఇప్పించాలని అధికారులను ప్రాధాయపడ్డారు. తహసిల్దార్ సంఘ మిత్ర కలగజేసుకొని భూ సమస్య న్యాయస్థానంలో తెలుసుకోండి అని చెప్పడంతో ధర్నాని విరమించారు.



## న్యాయవాదుల శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోవాలి

కోదాడ టౌన్ జూన్ 13 (ప్రజా జ్యోతి) : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన చట్టాల తో పాటు, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం పై ఐలూ ఆధ్వర్యంలో ఈనెల 15, 16 తేదీలలో హైదరాబాద్ లో నిర్వహించే న్యాయవాదుల రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతుల్లో సూర్యాపేట జిల్లా నుండి అధిక సంఖ్యలో న్యాయవాదులు పాల్గొని శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోవాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) సూర్యాపేట జిల్లా భాద్యులు వెజెల్ల రంగారావు, ఉయ్యాల నర్సయ్య లు గురువారం ఒక ప్రకటన లో కోరారు. హైదరాబాద్ లోని రంగారెడ్డి జిల్లా కోర్టుల సముదాయంలో నిర్వహించే ఈ శిక్షణ తరగతుల్లో ఐలు జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ ఎం పీ బీకాస్ రంజన్ భట్టాచార్య ప్రారంభిస్తారని వారు తెలిపారు. ఈ శిక్షణ తరగతుల్లో పాల్గొనే న్యాయవాదులు డెలిగేషన్ ఫీజు కింద 200 చెల్లించాలని, వారికి వసతి, భోజన సౌకర్యాలు నిర్వాహకులు కల్పిస్తారని వారు తెలిపారు. న్యాయవాదులు తమ వృత్తిలో రాణించేందుకు ఉపయోగపడే ఈ శిక్షణ తరగతుల్లో జిల్లా నుండి అధిక సంఖ్యలో న్యాయవాదులు పాల్గొని తమ వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాలని వారు కోరారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని ఇద్దరికీ గాయాలు

**కేసు నమోదు**

మునగాల జూన్ 13 (ప్రజా జ్యోతి): గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని బరాఖత్ గూడెం శివారులో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట జమ్మిగడ్డ కు చెందిన అడిదెల సతీష్ రెడ్డి(24), అడిదెల వినీషలు(26) అక్క తమ్ముళ్ళు, నగలు కొనేందుకు కోదాడ కు ద్విచక్ర వాహనం పై వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం వెనుక నుంచి ఢీకొట్టడంతో తలకు, శరీర భాగాలకు తీవ్ర గాయాలవ్వడంతో 108లో సూర్యాపేట కు తరలించినట్లు తెలిపారు. కాగా అత్యవసర చికిత్స నిమిత్తం హైదరాబాద్ కు తరలించినట్లు తెలిపారు. గాయపడిన వారి బాబాయ్ వెంకట్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అంజిరెడ్డి తెలిపారు.

# పోగొట్టుకున్న సొమ్మును బాధితుడి చేర్చిన పోలీస్ అన్నలు

**ఏఎస్ఐ రమేష్ కానిస్టేబుల్ సత్యనారాయణ హెూంగార్డ్స్ గోపయ్య చిన్నప్పను అభినందించిన సీఐ చరమందరాజు ఎస్సై ముత్తయ్య**



హుజూర్ నగర్ జూన్ 13(ప్రజా జ్యోతి): నేటి సమాజంలో చాలామంది అధికారులు వారు చేసే ఉద్యోగ బాధ్యతను వదిలేసి బాధ్యతాయుతంగా వ్యవహరిస్తుంటే హుజూర్ నగర్ కు చెందిన రక్షకబటులు మేము రక్షించే వారిమే కానీ భక్షించే వారం కాదని బాధ్యతాయుతంగా వ్యవహరించి బాధితుడు తెలిపిన వెంటనే తాను పోగొట్టుకున్న సొమ్మును తనకు అందజేయడంలో పోలీస్ అన్నలు ఎంతో చాకచక్యాన్ని ప్రదర్శించి బాధితునికి అందజేశారు.

వివరాల్లోకి వెళ్తే హుజూర్ నగర్ పట్టణం లోని ఫణిగిరి గట్టు వద్ద నివాసం ఉంటున్న ఆవుల శంభయ్య లక్ష్మీ దంపతులు వీరి కులం బుడబుక్కల. వృత్తి యాచకలు వీళ్ళు మేడారం జాతర,భద్రాచలం ,వీరభద్ర స్వామీ దేవాలయ వద్ద భిక్షాటన చేస్తూ జీవిస్తున్నారు.వారు బుదవారం రాత్రి కోదాడ నుండి హుజూర్ నగర్ కు వచ్చేందుకు మిర్యాల గుడెం డిపో కు చెందిన అర్ టి సి డీలక్స్ %ూ 05౧% 0217 బస్ లో రాత్రి 11 గంటల సమయంలో వారు బిక్షేటను చేసిన 34000 రూపాయల నగదు సంచి బస్ లోనే మర్చిపోయి వారు దిగిపోయారు దిగిన అనంతరం చెక్ చేసుకోగా డబ్బులు సంచి కనపడకపోవడంతో నైట్ పెట్రోలింగ్ డ్యూటీ లో ఉన్న ఏ ఎస్ ఐ రమేష్ కానిస్టేబుల్ సత్యనారాయణ హెూంగార్డ్స్ చిన్నప్ప, గోపయ్య కు తెలపగా వారు వెంటనే స్పందించి మిర్యాలగూడ డిపో కి ఫోన్ చేసి డ్యూటీలో ఉన్న ఆర్టీసీ డ్రైవర్ నెంబర్ తీసుకుని వెంటనే బస్సు డ్రైవర్ బస్సులో వెళ్ళు మర్చిపోయిన సంచిని అదే సంచిలో ఉన్న వారి దుస్తులు 34 వేల రూపాయలను గుర్తించి మిర్యాలగూడ డిపోకు అప్పగించారు పోలీసులు వాటిని రికవరీ చేసుకొని గురువారం బాధితులకు సీఐ చరమందరాజు ఎస్ఐ ముత్తయ్య ఆధ్వర్యంలో బాధితులకు అందజేయడం జరిగింది ఈ సందర్భంగా

సీ ఐ చరమందరాజు మాట్లాడుతూ హుజూర్నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో భిక్షాటన చేస్తూ జీవిస్తున్న వారు కోదాడ నుండి హుజూర్ నగర్ కు వస్తూ రాత్రి ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేస్తూ డబ్బులున్న సంచి మర్చిపోయారు. ఇదే విషయం పై హుజూర్ నగర్ పోలీసు స్టేషను నైట్ పెట్రోలింగ్ లో ఉన్న ఎ ఎస్ ఐ రమేష్ కు తెలపగా వెంటనే స్పందించి మిర్యాలగూడ డిపో కి పోన్ చేసి డ్యూటీ ఉన్న అర్ టి సి డ్రైవర్ నెంబరు తీసుకుని పోన్ చేసి విషయం చెప్పగా బస్సు డ్రైవర్ అదే బస్ లో వీళ్ళు మర్చిపోయిన సంచిని, అదే సంచిలో ఉన్న వారీ దుస్తులు □34000 లను గుర్తించి వాటిని మిర్యాల గూడెం డిపో ల అప్పగించారు. పోలీసులు వాటిని రికవరీ చేసుకొని గురువారం బాధితులకు హుజూర్ నగర్ సీఐ చరమందరాజు ఎస్ ఐ ముత్తయ్య ఎ ఎస్ ఐ రమేష్ చేతుల మీదగా బాధితులకు అందజేసి సిబ్బందిని సిఐ అభినందించడం జరిగింది.



# గడ్డివాము దగ్ధం

నడిగూడెం, జూన్ 13, ప్రజా జ్యోతి: మండల పరిధిలోని కరివిరాల గ్రామానికి చెందిన మిడిదొడ్డి సరోజినమ్మ భర్త పుల్లయ్య కులము రజక వయసు 65 సంవత్సరాలు. ఇంట్లో నిద్రిస్తుండగా ఇంటి పక్కన ఉన్న స్థలంలో తమ గడ్డివాముకి గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించిన సంఘటన బుధవారం రాత్రి 12 గంటల సమయంలో జరిగినది. గడ్డి వాము మంటల్లో కాలిపోతుండగా ఇంటి ఎదురుగా ఉన్న గునగంటి లక్ష్మమ్మ గడ్డివాము తగలబడుతున్న విషయాన్ని చూసి మాకు తెలుపగా, మేము లేచి సరికి గడ్డి వాము తగలబడతుండగా వెంటనే ఫైర్ స్టేషన్ కు ఫోన్ చేయగా ఆలస్యం కావడంతో జనమంతా ఏకమై నీళ్లతో గడ్డివామును ఆర్పె ప్రయత్నం చేయగా మంటలో 250 మోపూలు కాలిపోవడంతో సుమారు పది హేను వేల రూపాయల వరకు నష్టం వాటిలినట్లు బాధితురాలు సరోజన తెలిపారు. బాధితురాలు పత్రికల వారితో మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా తమ భూమి విషయంలో తరచూ మా మరిది మిడిదొడ్డి నాగయ్య కుటుంబ సభ్యులైన మిడిదొడ్డి శ్రీనివాస్, క్రాంతి కుమార్, నాగయ్య, శిరీష, పావని, సంగమ్మ లతో గొడవలు జరుగుతున్నాయని, ఏనాటికైనా మిమ్మల్ని అంతూ చూస్తామని చంపుతామని బెదిరిస్తున్నారు. మా గడ్డి వాము దగ్ధం కావడానికి కూడా వీరే కారణమై ఉంటారని అనుమానంతో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.

**ఎస్ఐ వివరణ**

గడ్డివాములు దగ్ధమైన విషయంలో బాధితురాలు కొంతమంది వ్యక్తులపై అనుమానం ఉన్నట్లు ఫిర్యాదు చేశారని ఫిర్యాదు పై దర్యాప్తు చేయనున్నట్లు తెలిపారు....



# పొలం చుట్టూ ఫెన్సింగ్ కడీలను ధ్వంసం చేసిన వారిపై చర్యకు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు

రాజాపేట, జూన్ 13 (ప్రజా జ్యోతి) రాజాపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన బిచ్చాల సత్తమ్మ కు చెందిన సర్వేనెంబర్ 173 లో వున్న ఒక ఎకరం భూమి ఫెన్సింగ్ కడిలను ధ్వంసం చేసిన వారిపై చర్య తీసుకోవాలంటే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు గురువారం తెలిపారు. భర్త బిచ్చాల బాలయ్య సాదా బైనమా ద్వారా 1998 లో కొనుగోలు చేసినట్లు, తహసిల్ కార్యాలయం ద్వారా ఆంధ్రప్రదేశ్ పాస్బుక్కులు చేసుకున్నట్లు, కాస్తు, ఖబ్జా తామే ఉన్నట్లు,ధరణి ద్వారా కొత్త పాస్ బుక్కు రాలేదని, ధరణి పట్టాదార్ పాస్ బుక్ కోసం మీ సేవ ద్వారా దరఖాస్తు చేసినట్లు వివరించారు. అట్టి కాగితాలు విచారణలో ఉన్నవని, ఖాస్తు కబ్జా లో ఉన్న భూమి లోకి పాత పడ్డదారులు మహమ్మద్ యాకూబ్, మహమ్మద్ షబానా అనే ఇద్దరు వ్యక్తులు కొంతమందిని పిలిపించి తమ పొలం చుట్టూ ఉన్న కడిలను ధ్వంసం చేశారని, తమనే బెదిరిస్తున్నారన్నారు. తమ భర్త సంపాదించిన ఆస్తి అక్రమంగా తీసుకుంటే తమకు చావు తప్పదని, న్యాయం చేయాలనీ కోరుతూ పొలంలో కడిలు పగల గొట్టిన వారిపై కేసు నమోదు చేయాలనీ ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



# అక్షరాల 12.18 లక్షలు పన్ను కట్టాల్సిందే..

**శ్రీమతి సీత మెమోరియల్ స్కూల్ కు మూడో నోటీసు జారీ చేసిన చింతలపాలెం గ్రామపంచాయతీ**

**పాత భవనంపై కడుతున్నది రెసిడెన్షియల్ టాక్స్**

**ఇప్పుడు రెండు భవనాలకు కట్టవలసిన కమర్షియల్ టాక్స్ సంవత్సరానికి 1 లక్ష 14 వేలు**

**వారం రోజుల్లో చర్యలు తీసుకుంటాం డిపిఓ సురేష్ కుమార్**



చింతలపాలెం జూన్ 13 (ప్రజా జ్యోతి) :- శ్రీమతి సీత మెమోరియల్ స్కూల్ పై పలు పత్రికల్లో వచ్చిన కథనాలపై డిపిఓ సురేష్ కుమార్ స్పందించారు. ఈ సందర్భంగా తనకు వినతిపత్రం ఇవ్వడానికి వచ్చిన వారితో మాట్లాడుతూ సమస్య తన దృష్టికి వచ్చిందని, గ్రామపంచాయతీ నుండి నోటీసులు ఇప్పిస్తున్నామని, వారం రోజుల్లో చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాగా చింతలపాలెం గ్రామపంచాయతీ శ్రీమతి సీత మెమోరియల్ స్కూలుకు మూడో నోటీసు జారి చేసింది. నోటీసులో భాగంగా అంజని సిమెంట్స్ ఆధ్వర్యంలో నిర్వహించే సీత మెమోరియల్ స్కూల్ గ్రామపంచాయతీ అనుమతి లేకుండా అదనపు గదులు నిర్మించారని. 2012 నుంచి స్కూల్ కు సంబంధించి గ్రామపంచాయతీ కి పన్ను చెల్లించడం లేదని పేర్కొన్నారు. 13.78 లక్షల కమర్షియల్ టాక్స్ చెల్లించాల్సి ఉండగా, కేవలం 1.60లక్షలు రెసిడెన్షియల్ టాక్స్ మాత్రమే చెల్లించారని నోటీసులో పేర్కొన్నారు. ఇంకా 12.18 లక్షలు చెల్లించాల్సి ఉందని నోటీసులో పేర్కొన్నారు. వారం రోజుల్లో జవాబు ఇవ్వాలని లేని పక్షంలో గ్రామ పంచాయతీ రాజ్ చట్టం 2018 ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ ప్రతులను కలెక్టర్ కు పంపినట్లు పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ తెలిపారు.

# బొక్క భూపాల్ రెడ్డి విద్యార్థులకు భోజన ప్లేట్లు గ్లాసులు పంపిణీ



భూదాన్ పోచంపల్లి, జూన్ 13 (ప్రజాజ్యోతి): ఉమ్మడి ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు బొక్క భూపాల్ రెడ్డి 80 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుంది. అందులో భాగంగా భూదాన్ పోచంపల్లి మండలంలోని ఇంద్రియాల గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు భోజన ప్లేట్లు గ్లాసులు పంపిణీ చేయడం జరిగింది. అలాగే కులవృత్తుల వారికి బకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బొక్క భూపాల్ రెడ్డి సత్త శేఖర్ నోముల మాధవరెడ్డి పెద్దిరెడ్డి యాదగిరి శెట్టి సురేష్ పట్నం రాజశేఖర్ గరిసె వెంకటేష్ పాఠశాల ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# పొలం చుట్టూ ఫెన్సింగ్ కడీలను ధ్వంసం చేసిన వారిపై చర్యకు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



రాజాపేట, జూన్ 13 (ప్రజా జ్యోతి): రాజాపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన బిచ్చాల సత్తమ్మ కు చెందిన సర్వేనెంబర్ 173 లో వున్న ఒక ఎకరం భూమి ఫెన్సింగ్ కడిలను ధ్వంసం చేసిన వారిపై చర్య తీసుకోవాలంటే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు గురువారం తెలిపారు. భర్త బిచ్చాల బాలయ్య సాదా బైనమా ద్వారా 1998 లో కొనుగోలు చేసినట్లు, తహసిల్ కార్యాలయం ద్వారా ఆంధ్రప్రదేశ్ పాస్బుక్కులు చేసుకున్నట్లు, కాస్తు, ఖబ్జా తామే ఉన్నట్లు,ధరణి ద్వారా కొత్త పాస్ బుక్కు రాలేదని, ధరణి పట్టాదార్ పాస్ బుక్ కోసం మీ సేవ ద్వారా దరఖాస్తు చేసినట్లు వివరించారు. అట్టి కాగితాలు విచారణలో ఉన్నవని, ఖాస్తు కబ్జా లో ఉన్న భూమి లోకి పాత పడ్డదారులు మహమ్మద్ యాకూబ్, మహమ్మద్ షబానా అనే ఇద్దరు వ్యక్తులు కొంతమందిని పిలిపించి తమ పొలం చుట్టూ ఉన్న కడిలను ధ్వంసం చేశారని, తమనే బెదిరిస్తున్నారన్నారు. తమ భర్త సంపాదించిన ఆస్తి అక్రమంగా తీసుకుంటే తమకు చావు తప్పదని, న్యాయం చేయాలనీ కోరుతూ పొలంలో కడిలు పగల గొట్టిన వారిపై కేసు నమోదు చేయాలనీ ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

